క్రీస్తు.. గొప్ప మానవతావాది

క్రైస్తవులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు: వద్దిరాజు, నామా, సండ్ర, కూసంపూడి

వెంకట వీరయ్య కూసంపూడి మహేశ్

ఖమ్మం/ సత్తుపల్లి టౌన్, డిసెంబర్ 24: ఏసుక్రీస్తు గొప్ప మానవతావాది అని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవి చంద్ర, ఖమ్మం మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్ పేర్కొన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా శాంతిమార్గంలోనే పయనించాలన్న సందేశాన్ని సమాజానికి ఇచ్చారని గుర్తుచేశారు. బుధవారం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఉమ్మడి జిల్లాలోని క్రైస్తవులందరికీ వారు మంగళవారం వేర్వేరు ప్రకటనల్లో వారు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు బోధనలు అనుసరణీయమని అన్నారు. ప్రేమ, దయ, కరుణ వంటి వాటిని ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో అలవర్చుకోవాలని, ప్రభువు దీవెనలు ప్రతి ఒక్కరికీ లభించాలని ఆకాంక్షించారు.

'పాలెం'లో పర్యటించిన మంత్రి తుమ్మల

సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి తుమ్మల

రఘునాథపాలెం, డిసెంబర్ 24: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రఘునాథపాలెం మండలంలో మంగళవారం పర్యటించారు. ఈర్లపూడి, కొర్లబోడు తండా గ్రామాల్లో పర్యటించిన మంత్రి.. సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ, జడ్పీ సీఈవో దీక్షా రైనా, ఆర్డీవో నర్సింహారావు, తహసీల్దార్ లూథర్ విల్సన్, పంచాయితీరాజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే

విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే రఘోత్తమరెడ్డి

మధిర, డిసెంబర్ 24: శ్రీనివాస రామానుజన్ జన్మదినం సందర్భంగా ఈ నెల 22న తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన తెలంగాణ గణిత ప్రతిభా పరీక్షలో మధిర మండల విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబరిచారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కూర రఘోత్తమరెడ్డి ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు గణితంలో ప్రతిభ కలిగి ఉంటే మిగిలిన సబ్జెక్టుల్లో కూడా ముందుంటారని అన్నారు. మధిర మండలం నుంచి పాల్గొని ప్రతిభ చూపిన విద్యార్థులు ఏ శైని, ఓ సంధ్యారాణి, ఎన్.రమ్యను ఎమ్మెల్యే, టీఎంఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కే.చంద్రశేఖర్, గణిత ఉపాధ్యాయులు బూసా కోటేశ్వరరావు, పోలె సుధాకర్, కే.కృష్ణప్రసాద్, హెచ్ఎం కే.నారాయణదాస్, సీహెచ్.సాధుసమాధానం, తోట నర్సింహారావు, చాంద్ పాషా, వీ.శంకర్‌రావు, ఎం.శ్రీనివాసరావు, ఎంఈవో వై.ప్రభాకర్ అభినందించారు.

ప్రజా సమస్యలపై ప్రత్యక్ష పోరాటం: సండ్ర

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర

పెనుబల్లి, డిసెంబర్ 24: కాంగ్రెస్ పార్టీ ప్రజలను చేస్తున్న మోసాలను ఎండ గట్టేందుకు ప్రత్యక్ష పోరాటం చేయడమే మార్గమని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. పెనుబల్లి మండల కార్యకర్తల సమావేశం పెనుబల్లి సీనియర్ నాయకుడు కోటగిరి సుధాకర్‌బాబు నివాసంలో మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సండ్ర మాట్లాడుతూ ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేయగలిగింది ఏమీలేదని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు కనగాల వెంకట్రావు, భూక్యా ప్రసాద్, సీనియర్ నాయకులు లక్ష్మణరావు, వెంకటేశ్వరరావు, అశోక్ కుమార్, సత్యనారాయణ, కిరణ్‌రెడ్డి, తావునాయక్, తదితరులు పాల్గొన్నారు.

'ఓపెన్' అడ్మిషన్లకు తత్కాల్ షెడ్యూల్: డీఈవో

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 24: తెలంగాణ రాష్ట్ర ఓపెన్ స్కూల్ సొసైటీలో 2024–25 విద్యాసంవత్సరంలో టెన్త్, ఇంటర్ అడ్మిషన్ల కోసం తత్కాల్ పద్ధతిన ప్రత్యేక షెడ్యూల్‌ను ప్రకటించినట్లు డీఈవో సోమశేఖరశర్మ, కోఆర్డినేటర్ మద్దినేని పాపారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 24 నుంచి 30 వరకు ప్రవేశాలు పొందేందుకు అవకాశం ఉందని అన్నారు. ఇతర వివరాలకు 8008403522 నంబరులో సంప్రదించాలని కోరారు.

డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ సరఫరా: ఎస్ఈ

నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న విద్యుత్ ఉద్యోగులు

మామిళ్లగూడెం, డిసెంబర్ 24: రానున్న వేసవిలో డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ సరఫరా చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు విద్యుత్ శాఖ ఖమ్మం సర్కిల్ ఎస్ఈ సురేందర్ పేర్కొన్నారు. విద్యుత్ డిమాండ్ అంచనా మేరకు ఇప్పటికే ఆరు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మరో 16 పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను అవసరం మేరకు సబ్ స్టేషన్లలో ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. గడిచిన కాలంలో అంతరాయాలను విశ్లేషించి, వాటి ఆధారంగా బ్రేక్ డౌన్ రెక్టిఫికేషన్ టీములను నియమిస్తున్నట్లు చెప్పారు.

బీమా చెక్కు అందజేత

చెక్కు అందజేస్తున్న బ్రాంచ్ మేనేజర్ రామారావు

ఖమ్మం, డిసెంబర్ 24: ఖమ్మం చర్చికాంపౌడ్‌లో ఉన్న శ్రీరామ్ జనరల్ ఇన్సూరెన్స్ కార్యాలయంలో ఓ మహిళకు బీమా చెక్కును మంగళవారం అందజేశారు. ఖమ్మంరూరల్ మండలం చింతపల్లి గ్రామానికి చెందిన పగిల్ల నాగేశ్వరరావు (31) ఏడాది క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. అతడికి మంజూరైన రూ.15 లక్షల బీమా చెక్కును అతడి భార్య ప్రసన్నకుమారికి బ్రాంచ్ మేనేజర్ కొప్పుల రామారావు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు ముత్యం పెద్ద కృష్ణారావు, బాబు, లాలయ్య, హనుమంతు, రాజు పాల్గొన్నారు.

ఎన్నెస్పీ కాలువపై బ్రిడ్జి నిర్మించాలి: సీపీఎం

వికలాంగుల కాలనీలో పర్యటిస్తున్న సీపీఎం బృందం

రఘునాథపాలెం, డిసెంబర్ 24: ఖమ్మం టేకులపల్లి డబుల్ బెడ్‌రూం కాలనీ, వికలాంగుల కాలనీ ప్రాంతాల్లో మంగళవారం సీపీఎం నాయకులు పర్యటించారు. ఆయా కాలనీల ప్రజలు ఖమ్మం నగరానికి చేరుకోవాలంటే వ్యయ ప్రయాసాలకోర్చాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యలో ఉన్న ఎన్నెస్పీ కాలువపై బ్రిడ్జి లేకపోవడంతో చుట్టూ తిరిగి, కిలోమీటర్ల కొద్దీ ప్రయాణించి రాకపోకలు సాగించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకని టేకులపల్లి డబుల్ బెడ్‌రూం నుంచి ఎన్నెస్పీ కెనాల్ మీదుగా శ్రీశ్రీ సర్కిల్ వరకు, రాజీవ్‌నగర్ గుట్ట ఎన్నెస్పీ కెనాల్ మీదుగా వికలాంగుల కాలనీ, కొత్త బస్టాండ్ వరకు బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం నాయకులు వై.విక్రమ్, ఎర్రా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ నాయకుడు మృతి

కారేపల్లి,డిసెంబర్ 24: మండలంలోని మాదారం గ్రామానికి చెందిన సీఐటీయూ నాయకుడు కోయల రాములు మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పలువురు నాయకులు రాములు భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించి, కుటుంబసభ్యులకు సంతాప, సానుభూతి వ్యక్తం చేశారు. నివాళి అర్పించిన వారిలో నాయకులు అన్నరవరపు కనకయ్య, రేపాకుల శీనివాసరావు, కొండబోయిన నాగేశ్వరరావు, మధు, నరేంద్ర, రామారావు, నాగేశ్వరరావు, నాగమణి, రామ్మూర్తి, వెంకటప్పారావు, అబ్బాస్, సాంబశివరావు, పద్మ, మంగీలాల్ తదితరులు ఉన్నారు.

క్రీస్తు బోధనలు అనుసరణీయం: సండ్ర

సత్తుపల్లి టౌన్: కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర, సత్తుపల్లి: పాస్టర్లకు స్వీట్లు బాక్స్ అందజేస్తున్న సండ్ర, మధిర: మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ లత

సత్తుపల్లిటౌన్/ సత్తుపల్లి/ పెనుబల్లి/ వేంసూరు/మధిర/ఖమ్మం రూరల్/బోనకల్లు, డిసెంబర్ 24 : ప్రేమ, సహనం, సేవాగుణం వంటి క్రీస్తు బోధనలు అనుసరణీయమని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. మంగళవారం సత్తుపల్లి పట్టణ పరిధిలోని ఆర్‌సీఎం మౌంట్ కార్మెల్ చర్చిలో కేక్ కట్ చేసి క్రిస్టియన్లకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ సందర్భంగా గత 15 ఏళ్లుగా ఈ చర్చికి వస్తున్నానని గుర్తు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మహేష్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, కౌన్సిలర్ అద్దంకి అనిల్, నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా తల్లాడ, పెనుబల్లి, వేంసూరు మండలాల్లోని పలు చర్చిల్లో కేక్ కట్ చేసి, స్వీట్ బాక్స్‌లను పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, వెంకట్‌లాల్, దాసు రావు, శ్రీనివాసరెడ్డి, చిన్నబ్బాయి, చలపతిరావు, గొర్ల రామ్మోహన్‌రెడ్డి, పగుట్ల వెంకటేశ్వరరావు, మాజీసీడీసీ డైరెక్టర్ పుచ్చకాయల శంకర్‌రెడ్డి, నాయకులు దొడ్డ వెంకటకృష్ణారెడ్డి, మారోజు సురేష్, గొర్ల శ్రీనివాసరెడ్డి, యర్రా రమేష్, మోరంపూడి శ్రీధర్‌బాబు, సత్యనారాయణరెడ్డి, మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మధిర మున్సిపాలిటీలో..

మధిర, డిసెంబర్ 24: మధిర మున్సిపాలిటీ కార్యాలయంలో సెమీక్రిస్మస్ వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకవర్గం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత, మున్సిపల్ వైస్‌చైర్మన్ శీలం విద్యాలత, మున్సిపల్ కమిషనర సంపత్‌కుమార్, కౌన్సిలర్లు కల్యాణి, అప్పారావు, మాధురి, నాగరాణి, మునుగోటి వెంకటేశ్వరరావు, లక్ష్మి, కట్టా గాంధీ, కోఆప్షన్ సభ్యులు భరణి, రాఘవరావు, డీఈ నరేశ్‌రెడ్డి, టీపీఎస్ శ్రీనివాస్, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

ఖమ్మం రూరల్: హార్వెస్టు స్ప్రింగ్ లీఫ్ పాఠశాలలో..

రూరల్ పాఠశాలల్లో..

ఖమ్మం రూరల్, డిసెంబర్ 24: మండలంలోని హార్వేస్ట్ స్ప్రింగ్‌లీఫ్ పాఠశాలలో మంగళవారం క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా చిన్నారులను శాంతా క్లాజ్, రంగురంగుల వస్త్రాధారణలతో ముస్తాబు చేశారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ పార్వతీరెడ్డి మాట్లాడుతూ కుల,మత బేధాలు లేకుండా అందరు సోదర భావంతో మెలగాలని, దేవుడు దృష్టిలో మానవులంతా ఒకటేనన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ పీ రవి మారుత్, రవిశంకర్, హెచ్ఎం ప్రీతి పాల్గొన్నారు. అదే విధంగా వరగంల్ క్రాస్‌రోడ్డులోని హ్యాపీ కిడ్స్ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.

బోనకల్లులో..

బోనకల్లు, డిసెంబర్ 24: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని శాంతి నిలయంలో ఉన్న మానసిక దివ్యాంగులకు నిరీక్షణ జయం ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో మంగళవారం దుస్తులు అందజేశారు. అనంతరం కేక్ కటింగ్ చేసి, స్వీట్లు, అల్పాహారం అందజేశారు. కార్యక్రమంలో గుమ్మా సైదులు (108), లక్ష్మీరాంబాబు, స్వర్ణప్రియ, వినోద్, బిందు, పాస్టర్లు వీ.భరత్‌కుమార్, బీ.అబ్రహం, ఎన్.జాకబ్ పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లో క్రిస్మస్ వేడుకలు

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 24: ఖమ్మంలోని పలు ప్రైవేట్ విద్యాసంస్థల్లో క్రిస్మస్ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. రెజొనెన్స్ శ్రీనగర్ పాఠశాలలో డైరెక్టర్లు కొండా శ్రీధర్‌రావు, కొండా కృష్ణవేణి, స్మార్ట్‌కిడ్జ్‌లో కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య, డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, విన్‌ఫీల్డ్‌లో డైరెక్టర్లు మన్నె కిశోర్‌కుమార్, పోలవరపు శ్రీకాంత్, గద్దె పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం రూరల్: హ్యాపీ కిడ్స్ పాఠశాలలో, పెనుబల్లి: కల్లూరులో స్వీట్‌బాక్స్‌లు అందజేస్తున్న మాజీఎమ్మెల్యే సండ్ర, బోనకల్లు: పిల్లలకు స్వీట్లు తినిపిస్తున్న పాస్టర్లు

డైరీ ఆవిష్కరించిన మధిర బార్‌అసోసియేషన్ సభ్యులు

డైరీ ఆవిష్కరిస్తున్న బార్‌అసోసియేషన్ సభ్యులు

మధిర, డిసెంబర్ 24: సుప్రీంకోర్టు బార్ కౌన్సిల్ సభ్యులు పీ.విష్ణువర్ధన్‌రెడ్డి రూపొందించిన 2025 సంవత్సరం డైరీని మంగళవారం మధిర బార్‌అసోసియేషన్ సభ్యులు మధిర కోర్టులో ఆవిష్కరించారు. కార్యక్రమంలో బార్‌అసోసియేషన అధ్యక్షుడు బీ.పుల్లారావు, సీనియర్ న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు, దిరిశాల జగన్మోహన్‌రావు, నంబూరి జనార్దన్‌రావు, చింతల గోపాల్, కట్టా పూర్ణచంద్రరావు, కావూరి రమేష్, కోట జ్ఞానేశ్, నెల్లూరి రవి, జే.రమేశ్, ఎం.సతీశ్, కే.విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

'రాజ్యలక్ష్మి మరణం ప్రజాతంత్ర ఉద్యమాలకు లోటు'

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 24: టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చావా దుర్గాభవాని మాతృమూర్తి చావా రాజ్యలక్ష్మి మరణం ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరని లోటని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ బాధ్యులు పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె మరణం పట్ల మంగళవారం ఒక ప్రకటనలో తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

'మద్దులపల్లి మార్కెట్'ను తక్షణమే పూర్తి చేయాలి

అదనపు కలెక్టర్‌కు వినతిప్రతం అందిస్తున్న ఏఐయూకేఎస్ నాయకులు

మామిళ్లగూడెం/ఖమ్మం రూరల్, డిసెంబర్ 24: మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు నిర్మాణ పనులను తక్షణమే పూర్తి చేయాలని అఖిల భారత యునైటెడ్ కిసాన్ సభ (ఏఐయూకేఎస్) నాయకులు కోరారు. ఈ మేరకు ఖమ్మం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డిని ఆ సంఘం నాయకులు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జాతీయ రహదారులతో అనుసంధానం చేయడం వల్ల రవాణా సౌకర్యం మెరుగ్గా ఉంటుందని అన్నారు. ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, సంఘం నాయకులు గుర్రం అచ్చయ్య, మలీదు నాగేశ్వరరావు, ఆవుల వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, కేలోతు లక్ష్మణ్, వెంకయ్య, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

పామాయిల్, డ్రమ్ సీడ్‌పై అవగాహన

పామాయిల్ సాగుపై అవగాహన కల్పిస్తున్న ఏవో వాణి

కూసుమంచి, డిసెంబర్ 24: రైతులు అధిక ఆదాయం కోసం సాంప్రదాయ వ్యవసాయం కాకుండా నికర ఆదాయం వచ్చే విధంగా పామాయిల్ సాగు చేయాలని, వరి నారుమడులు పద్ధతి కాకుండా వెదజల్లె పద్ధతి కాని డ్రమ్ సీడ్ విధానం కాని అవలంబిస్తే మంచి లాభాలు వస్తాయని మండల వ్యవసాయశాఖ అధికారి రామడుగు వాణి అన్నారు. మండలంలోని పోచారం, నేలపట్ల గ్రామాల్లో మంగళవారం రైతులకు పామాయిల్ సాగు, వరిలో డ్రమ్ సీడ్, వెదజల్లే పధతులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పామాయిల్ వేస్తే 4 సంవత్సరాల తరువాత నుంచి 20 సంవత్సరాల పాటు నికర ఆదాయం వస్తుందన్నారు. వరి పాత పద్ధతిలో కాకుండా డ్రమ్ సీడ్, వెదజల్లే పద్ధతుల వల్ల 15 రోజుల ముందు పంట చేతికి రావటమే కాకుండా, రూ.10 వేల వరకు ఖర్చు తగ్గుతుందని తెలిపారు. నేలపట్లలో నెల్లూరి జగన్ రైతు పొలంలో డ్రమ్ సీడ్ విధానం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈవో ప్రియాంక, వంశీ కృష్ణ, రైతులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన చర్చీలు

ఖమ్మం రూరల్: కిస్మస్ వేడుకలకు ముస్తాబైన కరుణగిరి చర్చి, తిరుమలాయపాలెం: క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన చర్చిలు

తిరుమలాయపాలెం, డిసెంబర్ 24: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని చర్చీలను ముస్తాబు చేశారు. తిరుమలాయపాలెం, మాదిరిపురం, సుబ్లేడు, పిండిప్రోలు తదితర గ్రామాల్లో చర్చీలను రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు. క్రిస్మస్ వేడుకలను ఆనందంగా జరపుకోవాలని పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు.

కారేపల్లిలో..

కారేపల్లి, డిసెంబర్ 24: క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ఏసుక్రీస్తు ప్రార్థన మందిరాలు సుందరంగా ముస్తాబయ్యాయి. మండలంలోని ప్రార్థన మందిరాలను రంగులతో, విద్యుద్దీపాలతో అలంకరించారు. వారం నుంచే క్రైస్తవులు తమ ఇండ్ల ముందు నక్షత్రపు ఆకృతిలో ఉన్న విద్యుద్దీపాలను ఏర్పాటు చేశారు.

ఖమ్మం రూరల్‌లో..

ఖమ్మం రూరల్, డిసెంబర్ 24: జిల్లాలోనే అతి పెద్ద క్రైస్తవ పుణ్యక్షేత్రం కరుణగిరి బుధవారం జరిగే క్రిస్మస్ వేడుకలకు సిద్ధమైంది. వేడుకలకు బిషప్ సగిలి ప్రకాశ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించనున్నారు. మండలంలోని మత విశ్వాసకులతో పాటు, ఇతర జిల్లాలు, ఆంధ్రప్రదేశ్‌నుంచి సైతం భక్తులు వచ్చే అవకాశం ఉంది.

గిరిబాబు మాతృమూర్తి మృతి పట్ల 'నామా' సంతాపం

ఖమ్మం, డిసెంబర్ 24: బీఆర్ఎస్ భద్రాద్రి జిల్లా అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు మాతృమూర్తి లక్ష్మి మృతి పట్ల ఖమ్మం మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు సంతాపం వ్యక్తం చేశారు. వైరా నియోజకవర్గానికి చెందిన గిరిబాబు మాతృమూర్తి.. ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న నామా నాగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. గిరిబాబు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

మొక్కజొన్న పంటలను పరిశీలించిన అధికారులు

మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న అధికారులు

బోనకల్లు, డిసెంబర్ 24: మండలంలోని చొప్పకట్లపాలెం గ్రామంలో మొక్కజొన్న పంటలను మధిర వ్యవసాయ సహాయ సంచాలకులు స్వర్ణ విజయచంద్ర మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి రెక్కల పురుగులు లేత మొక్కలపై పెట్టిన గుడ్లు పగిలి లద్దె పురుగులుగా మారి, గుంపులుగా ఆకుల మీద పత్రహరితాన్ని గోకితింటూ రంధ్రాలు చేస్తాయన్నారు. మొక్కజొన్న పంటను యాసంగిలో నవంబర్ నెలలో విత్తుకుంటే మంచిదని, ఆలస్యంగా విత్తుకుంటే పంటలో పురుగు ఉధృతి అధికంగా ఉంటుందని పేర్కొన్నారు. అంతర పంట లేదా కంచె పంటగా నేపియర్‌గడ్డిని వేసుకుంటే ఉధృతి తగ్గుతుందన్నారు. విత్తనం విత్తిన వారంలో జులకు ఎకరా పొలంలో 8–10 లింగాకర్షక బుట్టలు అమర్చి పురుగు ఉధృతిని గమనించవచ్చని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మరీదు త్రివేణి, రైతులు పాల్గొన్నారు.

ఏపీ నేతలకు ఎమ్మెల్సీ తాతా మధు పరామర్శ

వసంత నాగేశ్వరరావుతో ఎమ్మెల్సీ తాతా మధు

ఖమ్మం, డిసెంబర్ 24: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ హోం మంత్రి, సీనియర్ నాయకుడు వసంత నాగేశ్వరరావును, టీడీపీ మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్‌ను ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధు మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఏపీలోని నందిగామ మండలంలో ఐతవరం గ్రామంలోని వారి స్వగృహానికి మంగళవారం వెళ్లిన తాతా మధు.. వారిని పరామర్శించి యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ తండ్రిని ఆత్మీయంగా పలుకరించారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి

మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి

వైరారూరల్, డిసెంబర్ 24: మండలంలోని స్నానాల లక్ష్మీపురంలో జరుగుతున్న అభివృద్ధి పనులను డిప్యూటి సీఎం మల్లు భట్టివిక్రమార్క మంగళవారం పరిశీలించారు. తొలుత ఆయన శ్రీరామలింగేశ్వరస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రూ.3.20కోట్లతో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల్లో భాగంగా అభిషేక మండపం, స్వామివారి కల్యాణ మండపం, టాయిలెట్స్ పనులను పరిశీలించి పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్, పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నూతి సత్యనారాయణ, శీలం వెంకటనర్సిరెడ్డి, దేవస్థానం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బాక్సింగ్‌లో 'డీపీఎస్' విద్యార్థులకు గోల్డ్ మెడల్స్

విద్యార్థులను అభినందిస్తున్న డీఎస్‌డీవో సునీల్‌రెడ్డి

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 24: ఖమ్మంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ (డీపీఎస్) విద్యార్థులు మహితేజ్ చౌహన్, యువతేజ చౌహన్‌లు అండర్–14 బాక్సింగ్ చాంపియన్ షిప్‌లో గోల్డ్‌మెడల్ సాధించినట్లు స్కూల్ చైర్మన్ కడారి రవీందర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు పతకాలు సాధించిన విద్యార్థులను మంగళవారం ఖమ్మంలో పటేల్ స్టేడియంలో ఆయనతోపాటు డీఎస్‌డీవో సునీల్‌రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ విద్యార్థులను చదువుతోపాటు క్రీడల్లోనూ ప్రోత్సహిస్తూ ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నట్లు వివరించారు.

గంధసిరిలో పశువైద్య శిబిరం

ముదిగొండ, డిసెంబర్ 24: మండలంలోని గంధసిరిలో మంగళవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. పశు వైద్యాధికారులు అశోక్, రమేశ్ ఆధ్వర్యంలో 35 గేదెలకు గర్భకోశ పరీక్షలు చేసి, లవణ మిశ్రమాలు కలిసిన మందులు ఉచితంగా అందించారు. పశువులకు సరైన సమయంలో గర్భధారాణన చేయించాలని సూచించారు. మేలైన పశుగ్రాసాలు వాడడం వల్ల పాల దిగుబడి పెరుగుతుందని అన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన

వైరారూరల్, డిసెంబర్ 24: మండలంలోని గరికపాడులో రూ.64లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ మంగళవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకటేశ్వర్లు, గ్రామ కార్యదర్శి సురేశ్ బాబు, తాళ్లూరి రాంబాబు, గోసు కృష్ణ, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'యూటీఎఫ్ మహాసభలను జయప్రదం చేయాలి'

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 24: ఈ నెల 28, 29, 30 తేదీల్లో నల్గొండలో జరిగే టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర విద్యావైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలని సంఘం నేతలు చావా దుర్గాభవాని, రంజాన్, పారుపల్లి నాగేశ్వరరావు కోరారు. స్థానిక యూటీఎఫ్ భవన్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. అనంతరం మహాసభల వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. సంఘం నాయకులు జీవీ నాగమల్లేశ్వరరావు, వెంకన్న, షమీ, రాంబాబు, నర్సయ్య, రాందాసు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉపాధ్యాయురాలికి సన్మానం

సత్తుపల్లిటౌన్, డిసెంబర్ 24 : సత్తుపల్లిలోని గ్రంథాలయంలో మంగళవారం ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఉద్యోగం సాధించిన చల్లగుండ్ల పరమేశ్వరి, ఆదినారాయణ దంపతులను గ్రంథపాలకుడు నక్క మల్లికార్జున్‌రావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మిఠాయిలు పంపిణీ చేశారు.

టిప్పర్ లారీ బీభత్సం

పెనుబల్లి, డిసెంబర్ 24 : మండలంలోని ఉప్పలచలక గ్రామ సమీపంలో దేవతల గుట్ట వద్ద గ్రీన్‌ఫీల్డ్ టిప్పర్ లారీ బుధవారం బీభత్సం సృష్టించింది. లింగగూడెం నుంచి గడ్డి లోడ్‌తో వెళ్తున్న ట్రాక్టర్‌ను హెచ్‌జీ కంపెనీకు చెందిన గ్రీన్‌ఫీల్డ్ మట్టి టిప్పర్ లారీ ఢీకొట్టింది. దీంతో ట్రాక్టర్‌పై ఉన్న ఇద్దరు యువకులకు తీవ్రగాయాలు అవ్వడంతో స్థానికులు క్షతగాత్రులను పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. టిప్పర్ డ్రైవర్ పరారయ్యాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మట్టి టిప్పర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

ఆర్టీసీ బస్సుకు తప్పిన ప్రమాదం

మధిర రూరల్, డిసెంబర్ 24: ఖమ్మం నుంచి మధిర వస్తున్న ఆర్టీసీ బస్సుకు తృటిలో ప్రమాదం తప్పింది. మండలంలోని సిరిపురం గ్రామంలోని ఓవ ర్‌ట్యాంక్ సమీపంలో ఖమ్మం నుంచి మధిరకు వస్తున్న ఆర్టీసీ బస్సు ఎదురుగా వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఓవర్‌టేక్ చేస్తున్న క్రమంలో ద్విచక్ర వాహనాన్ని ఢీ కొని బస్సు ఒక్కసారిగా అదుపు తప్పి రోడ్డు దిగి పక్కన ఉన్న చెట్టుకు ఢీకొని ఆగింది. దీంతో పెద్ద ప్రమాదం తప్పింది.

రేపు సీపీఐ శతజయంతి ఉత్సవాలు

కొణిజర్ల, డిసెంబర్ 24: సీపీఐ శతజయంతి ఉత్సవాలను గురువారం ఖమ్మం నగరంలో నిర్వహించనున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేశ్ తెలిపారు. మంగళవారం మండలంలోని తనికెళ్లలో జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఖమ్మం నగరంలో ర్యాలీ, అనంతరం భక్తరామదాసు కళాక్షేత్రంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో యర్రాబాబు, తోట రామాంజనేయులు, పీవీ.రావు, కవిడే వీరభద్రం, యాసా వెంకటేశ్వరరావు, కనపర్తి విష్ణుమూర్తి పాల్గొన్నారు.